

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన

యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979

నల్లగొండ | epaper.news war.com | శనివారం 25, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :34 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో

# విజయం మాదే

- బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారు
- మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత
- అవినీతిపరులకు శిక్ష తప్పదు
- స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మట్నదటి దశ ఎన్ని కల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు.

వార్త 2లో



## బీజేపీలో చేరడంపై స్పందించిన మల్లారెడ్డి కోడలు ప్రీతి

గత కొంతకాలంగా మాజీ మంత్రి మల్లారెడ్డి బీజేపీలో చేరతారంటూ వస్తున్న వార్తలకు కోడలు ప్రీతి రెడ్డి చెక్ పెట్టారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం ప్రీతి రెడ్డి బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం ప్రీతి మాట్లాడుతూ.. తాను కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో టచ్‌లో ఉన్నది వాస్తవమే అని అన్నారు. 2



## ఆర్టీసీ సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు: బండి

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... 'ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కార్మికుడి ఆత్మహత్య.. ఇది ప్రభుత్వ హత్య' అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఇంత పెద్ద సమ్మె జరిగితే.. ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదంటూ మండిపడ్డారు. 2



2

## శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత: హరీశ్ రావు

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం తీవ్రంగా కలిచివేసిందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి పోస్ట్ చేశారు. శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలిచివేసింది



## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ స్వగ్రామం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

### వరంగల్ ముత్తోజిపేటలో బండి సంజయ్ వర్సెస్ పోలీసులు

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ స్వగ్రామం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

వార్త 2లో

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా

# వ్యవహరిస్తున్న ప్రభుత్వం

2



టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుంది. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చింది.

## ఆర్టీసీ కార్మిక సంఘాలతో

# ప్రభుత్వం చర్చలు..

టీజీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల పిలుపుతో చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. ఆర్టీసీ జేఏసీ నేతలతో ప్రభుత్వం నేడు చర్చలు జరపనుంది. ఈ రోజు ఉదయం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈ చర్చలు జరగనున్నాయి. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము సిద్ధమని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 32 డిమాండ్లను ప్రభుత్వం ఎదుట ఆర్టీసీ కార్మిక సంఘాలు ఉంచాయి.

2



## ఆర్టీసీ కార్మికులను రెచ్చగొట్టొద్దు.. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

హైదరాబాద్,



ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు అధైర్య పడవద్దని.. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని స్పష్టం చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలపాలన్నారు. ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యం తరం లేదని.. కానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని మంత్రి తెలిపారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే ఘటనలు జరుగుతున్నాయని... నేతలు సంయమనం పాటించాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. సమ్మె కారణంగా అన్ని జిల్లాల్లోనూ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది.



2

## కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి ఓ హెచ్చరిక: సబిత

## ఆర్టిసిని నిర్వీర్యం చేసే కుట్రలను

# మానుకోవాలి : కెటిఆర్

హైదరాబాద్:

ఆర్టిసి డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదని.. ముమ్మాటికీ సర్కారు హత్యనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నారని అందుకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంస్థ పరిరక్షణ, తోటి కార్మికుల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగం చేశారని, నర్సంపేట డిపోకు శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని తీసుకెళ్లనీయపోవడం దుర్మార్గం అని కెటిఆర్ విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి బిఆర్ఎస్ నేతలు అండగా నిలిచారని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కార్మికుల అరెస్టు దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.





2

## శంకర్ గౌడ్ కుటుంబానికి నష్ట పరిహారం ప్రకటించిన మంత్రి పొన్నం

ఆర్టిసి సమ్మె నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల సాయం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ స్వగ్రామం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

### వరంగల్ ముత్తోజిపేటలో బండి సంజయ్ వర్సెస్ పోలీసులు

వరంగల్, : న్యూస్‌వార్ ప్రతినిధి

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ స్వగ్రామం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ టెన్షన్ వాతావరణం



నెలకొంది. విషయం తెలిసిన వెంటనే వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ముత్తోజిపేటకు చేరుకుని కేంద్ర మంత్రితో మాట్లాడారు. నర్సంపేట డిపోకు శంకర్ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో ముత్తోజిపేటలో పరిస్థితి బండి సంజయ్ వర్సెస్ పోలీసులు అన్నట్టుగా మారింది. శంకర్ గౌడ్ అంత్యక్రియలు నిర్వహించాల్సిన కొడుకు హేమంత్‌ను బీజేపీ నేతలు నర్సంపేట డిపోకు తీసుకెళ్లారు. అయితే శంకర్ గౌడ్ డెడ్ బాడీని తిరిగి కూతురు ఇంటికి తరలించారు పోలీసులు. దీంతో ఆర్టీసీ డ్రైవర్ అంత్యక్రియలపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఎట్టిపరిస్థితుల్లో శంకర్ మృతదేహాన్ని డిపోకు తరలించాలని బండి సంజయ్ పట్టుబడుతుండగా.. అనుమతి లేదని పోలీసులు తేల్చి చెబుతున్నారు. దీంతో 365 జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. అంతకుముందు భారీ కాన్వాయ్‌తో బండి సంజయ్, బీజేపీ శ్రేణులు ముత్తోజిపేటకు చేరుకున్నారు. శంకర్ గౌడ్ మృతదేహానికి కేంద్ర మంత్రి నివాళులర్పించారు. బండి సంజయ్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

#### ప్రభుత్వంపై బండి సంజయ్ సీరియస్

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లనీయకపోవడం దారుణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తోందని ఆరోపించారు. మానవతా విలువలు లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సంప్రదాయాలను విస్మరిస్తోందని అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నేతలు ఆర్టీసీ కార్మికుల దగ్గరకు వెళ్లి రాజకీయం చేయలేదా అని ప్రశ్నించారు. శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లనివ్వకపోతే రేపటి వరకూ బాడీ ఇక్కడే ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం కుటుంబ సభ్యులకైనా మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లే అవకాశం కల్పించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

#### వెనుదిరిగిన బండి సంజయ్

ముత్తోజిపేట నుంచి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లిపోయారు. బండి సంజయ్‌తో శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు మాట్లాడారు. అంత్యక్రియల విషయంలో కుటుంబసభ్యులకు అభ్యంతరం లేకపోతే తనకూ అభ్యంతరం లేదంటూ ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో శంకర్ గౌడ్ అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# బీజేపీలో చేరడంపై స్పందించిన మల్లారెడ్డి కోడలు ప్రీతి

హైదరాబాద్, : న్యూస్‌వార్ ప్రతినిధి

గత కొంతకాలంగా మాజీ మంత్రి మల్లారెడ్డి బీజేపీలో చేరతారంటూ వస్తున్న వార్తలకు కోడలు ప్రీతి రెడ్డి చెక్ పెట్టారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం ప్రీతి రెడ్డి బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం ప్రీతి మాట్లాడుతూ.. తాను కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో టచ్‌లో ఉన్నది వాస్తవమే అని అన్నారు. అయితే బీజేపీలో చేరతానంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సామూహిక వందేమాతర గీతాలాపన కోసం మోదీని కలిసి ఆహ్వానించినట్లు చెప్పారు. మోదీ వస్తే పెద్ద ఈవెంట్ అవుతుందన్నారు. అందులో భాగంగానే ఇవాళ బీజేపీ కార్యాలయంలో చంద్ర శేఖర్ తివారీని కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. 'మా మామ మల్లారెడ్డి బీఆర్‌ఎస్‌లోనే ఉంటారు' అంటూ ప్రీతి రెడ్డి తేల్చిచెప్పారు. ఇటీవల కుటుంబసభ్యులతో సహా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మల్లారెడ్డి బీజేపీలో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా బీజేపీ కార్యాలయానికి ప్రీతి రెడ్డి రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ప్రధానిని ఎందుకు కలిశారో చెప్పి.. ఈ ప్రచారానికి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్,

టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుంది. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చింది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతోపాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులు ముందుగానే నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసింది. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం మాదే

### బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారు

### మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత

### అవినీతిపరులకు శిక్ష తప్పదు

### స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మట్నదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది



బీజేపీనే అంటూ ప్రకటించారు. మమత బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మట్నదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు..

హైదరాబాద్, : న్యూస్‌వార్ ప్రతినిధి

టీజీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల పిలుపుతో చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. ఆర్టీసీ జేఏసీ నేతలతో ప్రభుత్వం నేడు చర్చలు జరపనుంది. ఈ రోజు ఉదయం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈ చర్చలు జరగనున్నాయి. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము సిద్ధమని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 32 డిమాండ్లను ప్రభుత్వం ఎదుట ఆర్టీసీ కార్మిక సంఘాలు ఉంచాయి. వాటిలో 29 సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. కానీ మూడు డిమాండ్లపై పీటముడి నెలకొంది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, రెండు పీఆర్సీలు, ఆర్టీసీ ట్రేడ్ యూనియన్ ఎన్నికల నిర్వహణపై ఇరు వైపులా ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో కార్మిక సంఘాలను అధికారుల కమిటీ కొంత గడువు కోరినట్లు సమాచారం. ఈ రోజు జరిగే చర్చల్లో ఈ మూడింటిపైన ఏకాభిప్రాయం కుదిరితే కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందనే ఒక ప్రచారం నడుస్తోంది. ఈ చర్చల్లో భాగంగా తొలుత ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్, దానకిషోర్, సందీప్ సుల్తానియాతో ఆర్టీసీ జేఏసీ నేతలు భేటీ అవుతారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందంతో జేఏసీ నేతలు సమావేశం కానున్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఐఏఎస్ అధికారులతో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# ఆర్టీసీ సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు: బండి సంజయ్

కరీంనగర్, న్యూస్‌వార్ ప్రతినిధి

: ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... 'ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కార్మికుడి ఆత్మహత్య.. ఇది ప్రభుత్వ హత్య' అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఇంత పెద్ద సమ్మె జరిగితే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. గతంలో బీఆర్‌ఎస్ సర్కార్ చేసిన తప్పే.. కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కూడా ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 28వ పేజీలో ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రెండు పీఆర్‌సీలు చెల్లిస్తామని హామీ ఇచ్చారంటూ కాంగ్రెస్ మేనిఫెస్టోను కేంద్ర మంత్రి చదివి వినిపించారు. ఆర్టీసీ సమస్యలపై బీజేపీ పోరాడితే.. ఓటు కాంగ్రెస్‌కు వేశారని అన్నారు. 'మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత విధిస్తే ఎంత వస్తుంది. ఆ డబ్బులు బఠానీలు కొనుక్కోవడానికి కూడా సరిపోవు. ఢిల్లీకి పైసల మూటలు పంపడం ఆపితే కార్మికులకు డబ్బులు ఇవ్వొచ్చు' అంటూ సర్కార్‌కు కేంద్ర మంత్రి హితవుపలికారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తెలంగాణ నుంచే డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. మేనిఫెస్టోను ప్రధాని మోదీని అడిగి తయారు చేశారా అంటూ కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి ఓ హెచ్చరిక: సబిత

హైదరాబాద్:

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికవంటిదని మాజీ మం త్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. గురువారం జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అధికార అహంకారం, రాజకీయ ప్రతీకారంతో లేనిపోని కేసులు పెడుతున్నదని, అలాంటి కేసుల విషయంలో కోర్టులు సరైన న్యాయం చేస్తాయనే నమ్మకం హైకోర్టు తీర్పుతో స్పష్టమయిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిరంతరం రైతుల సంక్షేమమే కాంక్షించారని, అన్నదాతల కోసమే కాళేశ్వరంలాంటి ప్రాజెక్టులు కట్టించారని ఆమె పేర్కొన్నారు. కోర్టు తీర్పుతో కేసీఆర్ తప్పు చేయలేదని స్పష్టమయిందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సబితారెడ్డి అన్నారు. అంత పెద్ద ప్రాజెక్టును బలహీనపరచాలని ప్రభుత్వం చూస్తున్నదని, అలాంటి దురాలోచనను మానుకుని, ప్రాజెక్టులోని లోపాలను, దెబ్బతిన్న భాగాలను వెంటనే సరి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై చిల్లరమల్లర కేసులు పెట్టడం మానుకుని, ప్రజా సమస్యల పరిష్కారంపై, ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆమె సూచించారు.

# శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత: హరీశ్ రావు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం తీవ్రంగా కలిచివేసిందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి పోస్ట్ చేశారు. శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

#### హరీశ్ రావు ట్వీట్..

'ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం మా హృదయాలను తీవ్రంగా కలిచివేసింది. సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్‌కు మా ఘన నివాళులు. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మబలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాం. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత. ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడం వల్లనే ఈ దుస్థితి. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు కూడా అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి? ఇలా ఎంతమందిని బలి తీసుకుంటావు? ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించి, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలి. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అపాయింటెడ్ డే'గా ప్రకటించి, ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా, మీరు చేస్తున్న పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం. అధైర్యానికి లోనుకాకండి. కలిసికట్టుగా, న్యాయబద్ధంగా పోరాడి మన హక్కులను సాధించుకుందాం. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని మరోసారి మనవి చేస్తున్నాం. జోహార్ శంకర్ గౌడ్' అంటూ హరీశ్ రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తుతం అవినీతి పరుల చేతుల్లో ఉంది: రాఘవ్ చద్దా

ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

ఆప్ రాజ్యసభ పక్షాన్ని బిజెపిలో విలీనం చేస్తున్నామని రాజ్యసభ ఎంపి రాఘవ్ చద్దా తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీలో తిరుగుబాటు జరిగిందని, మూడింట రెండొంతుల మంది బిజెపిలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రాఘవ్ చద్దా మీడియాతో మాట్లాడారు. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజ్యసభలో 10 మంది సభ్యులు ఉన్నారని, పదిమందిలో ఏడుగురు బిజెపిలో చేరామని రాఘవ్ చద్దా తెలియజేశారు. హర్భజన్ సింగ్, స్వాతి మాలీవాల్, రాజేంద్ర గుప్తా, విక్రం సహానీ కూడా తమతో ఉన్నారని అన్నారు. ఉదయమే ఏడుగురు సభ్యులం వెళ్లి రాజ్యసభ ఛైర్మన్ ను కలిశామని, విలీనపత్రాలపై సంతకాలు చేసి రాజ్యసభ ఛైర్మన్ కు అందించామని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ..తన సిద్ధాంతాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ప్రస్తుతం ఆప్ ప్రజల కోసం పనిచేయట్లేదని, ప్రస్తుతం ఆప్ ను వ్యక్తిగత లాభాల కోసమే నడుపుతున్నారని మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ.. ప్రస్తుతం అవినీతి పరుల చేతుల్లో ఉందని, ఆప్ నేరాల్లో తాను భాగస్వామిని కాదలుచుకోలేదని రాఘవ్ చద్దా పేర్కొన్నారు.

# శంకర్ గౌడ్ కుటుంబానికి నష్ట పరిహారం ప్రకటించిన మంత్రి పొన్నం

హైదరాబాద్:

ఆర్టిసి సమ్మె నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల సాయం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తయ్యేలా జెఎసి నేతలు చొరవ తీసుకోవాలని కోరారు. ఆపత్కాలంలో రాజకీయాలు చేయవద్దని విపక్షాలకు సూచించారు. మరోవైపు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టిసి జెఎసి నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చేనేతను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



**చౌటుప్పల్ న్యూస్ వార్ ప్రతినిధి :**

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా చేనేత హక్కుల సాధన సభ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి జీవనాధారం చేనేత పరిశ్రమని, ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, గత ప్రభుత్వంలో పెట్టిన థ్రిఫ్ట్ పథకాన్ని నూలుపై 25% సబ్సిడీని ఈ ప్రభుత్వం కొనసాగించాలని చేనేత సహకార సంఘాల ఎన్నికల ను వెంటనే నిర్వహించి చేనేత పరిశ్రమను పునరుద్ధరించాలని కోరారు. చేనేత నాయకులు రాజకీయంగా ఎదగాలని రాజ్యాధికారం దిశగా పయనించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరావత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు మద్దతు తెలిపిన చౌటుప్పల్ జేఏసీ నాయకులు



**చౌటుప్పల్ న్యూస్ వారి ప్రతినిధి:**

గత మూడు రోజులుగా జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెలో నిన్న తమ హక్కుల సాధన కోసం ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కు చౌటుప్పల్ ఏరియా ఆర్టీసీ డ్రైవర్లతో కలిసి చౌటుప్పల్ జేఏసీ నివాళులర్పించింది. ఈ ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన కోరికల సాధన కోసం జరుపుతున్నఈ సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందంటూ జేఏసీ నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బుద్ధ సురేష్ మునుగోడు సమాఖ్య కన్వీనర్ ఎంవీ చారి, వెంకటేష్, రామదాసు, సిడి రెడ్డి, సుధాకర్, చిన్న కృష్ణయ్య, ఎస్వీ రెడ్డి, గణేష్, బాలరాజు, శ్రీను, రామకృష్ణ, అంజయ్య, కృష్ణ, లింగస్వామి, జంగయ్య, హరికృష్ణ ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రిక విడుదల

**చౌటుప్పల్ న్యూస్ వార్ ప్రతినిధి :**

స్థానిక పెరుమాళ్ ఆంజనేయ స్వామి దేవాలయానికి నియమించబడ్డ నూతన కమిటీ చేత ఈనెల 27వ తారీఖున ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రికను విడుదల చేసిన సందర్భంలో తెలియజేశారు ఈ ప్రమాణ స్వీకార సేవ కార్యక్రమానికి భక్తులు చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి నూతన చైర్మన్గా ఎన్నికైన ముత్యాల భూపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు ఏ చంద్రయ్య శివకుమార్ ప్రధాన కార్యదర్శి యెన్నెం బాలరాజు కోశాధికారి సామిడి రాఘవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోష్క వినయ్ కుమార్, చింతల పరమేష్ గజ్జల రాజు నల్ల జంగయ్య మెందు మల్లేష్ గుర్రం బాలరాజ్ భోగ వెంకటేశం సరుకంటి బాలకృష్ణారెడ్డి ఎన్నెం రమేష్ పోలోజు రామాచారి మొదలైన వారు పాల్గొన్నారు



# ప్రజల ఆరోగ్యం కూడా మా ప్రధాన బాధ్యతే..సర్పంచ్ సుర్వి సౌజన్యరాజుగౌడ్

**చౌటుప్పల్ న్యూస్ వార్ ప్రతినిధి :**

అల్లందేవిచెర్వు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తచెరువులో ఉపాధి హామీ పథకంలో భాగంగా పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, సర్పంచ్ శ్రీమతి సుర్వి సౌజన్య రాజు గౌడ్,ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఒ=ఆ ప్యాకెట్లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ, పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల కూలీలు డీహైడ్రేషన్ సమస్యలకు గురికాకుండా ఉండేందుకు ఒ=ఆ వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైనప్పుడు వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు కూడా కూలీలకు ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగినంత నీరు త్రాగడం, విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి మాత్రమే కాకుండా,ప్రజల ఆరోగ్యం కూడా తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముఖ్యర్ల కవిత స్వామి యాదవ్,ఆరోగ్యశాఖ అధికారి ముత్యాలు,ఆశా వర్కర్ సుర్వి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఊడుగు వెంకటేష్ గౌడ్, కారోబార్ అంతటి నాగరాజుగౌడ్,తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వం ఆర్టీసీపై ద్వంద వైఖరి విడనాడాలి

**హయత్ నగర్ న్యూస్ వార్ ప్రతినిధి:**

నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ గారి ఆత్మార్పణం అత్యంత హృదయ విదారకమైన సంఘటన అని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పిఏసి సభ్యుడు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఇలా ప్రాణత్యాగం చేయాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరమని శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో వారికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సంఘటన కేవలం ఒక వ్యక్తి విషాదం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల సమస్య తీవ్రతను బయటపెడుతుందని ఆయన పేర్కొంటూ అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిదికాదంటూ ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం, కార్మికుల ఆశలను దెబ్బతీయడం అనేది బాధాకరమని అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా అవుట్‌సోర్సింగ్ విధానాలను అమలు చేస్తూ, ఉన్న సిబ్బందిపై విపరీతమైన పని ఒత్తిడి పెంచడం వల్ల ఇలాంటి విషాద సంఘటనలు జరుగుతున్నాయని ఇది ప్రభుత్వ వైఫల్యానికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇలాంటి ఘటనలు జరిగిన ప్రతిసారి కేవలం నష్టపరిహారం ప్రకటించడం ద్వారా సమస్యను పక్కదారి పట్టించడం అనేది సరైన విధానం కాదని. సమస్యల మూలాలను పరిష్కరించకుండా, కేవలం కంటితుడుపు చర్యలు తీసుకోవడం వల్ల కార్మికుల పరిస్థితి మరింత దిగజారుతోందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మార్గదర్శకత్వంలో ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన సమస్యలపై పూర్తి అండగా తాము నిలుస్తామని హామి ఇచ్చారు.



కార్మికుల హక్కుల కోసం ఎటువంటి పరిస్థితుల్లోనూ తాము వెనుకడుగు వేయబోమని ఆయన తెలిపుతూ ప్రభుత్వం శంకర్ గౌడ్ కుటుంబానికి తగిన నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా, కుటుంబ సభ్యునికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే, బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజలకు తెలిసేలా వాస్తవాలను ప్రచురించాలి







## జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్



మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దినపత్రికలు, న్యూస్ చానళ్లు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని తెలిపారు. 2026-28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్ టి 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు, అర్హత లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్ లైన్ లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్ధార్థ, పార్వతి సురేష్ కుమార్, దేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్, రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, అయినంపూడి నవీన్ కుమార్, గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్, జి రవితేజ, మంత్రి సునీల్ కుమార్ లు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,